ISSN 2319-2550

బెంగుళూరు

# తెలుగుతేజం

సామాజిక, సాంస్కృతిక, సాహిత్య, రాజకీయ మాస పత్రిక

సంపుటి -7, సంచిక - 3, (ప్రత్యేక సంచిక) సెప్టంబరు 2022

# రామాయణ, భారత, భాగవతాలు - వ్యక్తిత్వ వికాసం

## 2022 సెప్టంబరు 8-9

## రెండు రోజుల జాతీయ సదస్సు





నిర్వహణ

**సాహిత్య భారతి - అనంతపురము**

**పతికి రాజ్యలక్ష్మి ఫౌండేషన్ - అనంతపురము**

70. మహాభారతంలో ఆదర్శపాత్ర - మహానుభావుడు విదురుడు 316
- రామకృష్ణ ఇడుకుల్ల
71. భారతంలో గురుదక్షిణ - సంబంధాలు వ్యక్తిత్వం 324
- డా॥ హెచ్.కిషన్
72. హనుమంతుని పాత్ర - వ్యక్తిత్వ వికాసం 329
- వేదాంతం శరత్‌చంద్ర
73. భగవద్గీత - వ్యక్తిత్వవికాస సూత్రాలు 332
- డా॥ కె. విజయవేణి
74. ఇతిహాస భారత సమకాలీన వ్యక్తిత్వ వికాసం 337
-పోలపల్లి శ్రీకాంత్
75. మహాభారతములో మహారాణి కుంతీదేవి వ్యక్తిత్వం 339
- జోషి మధుసూదన శర్మ
76. పోతన మహాభాగవత అవతారికా పద్యాలు - సద్గుణప్రేరకాలు 343
- ఆకొండి వెంకటలక్ష్మి
77. "భారతంలో ఉపాఖ్యానాలు - వ్యక్తిత్వ వికాసం" 348
- షేక్ షానాజ్ బేగం
78. రామాయణ భారత భాగవతాలు - స్నేహం - వ్యక్తిత్వ వికాసం 354
- డా. రాపోలు శ్రీనివాస్
79. ఆదర్శ వ్యక్తిత్వానికి ప్రతీక - సీతాదేవి 360
- డా॥ బత్తుల అశోక్ కుమార్
80. నలోపాఖ్యానం - దమయంతి పాత్ర చిత్రణ - వ్యక్తిత్వ వికాసం 365
- బి గంగాదేవి
81. భాగవతంలోని మానవ సంబంధాలు - వ్యక్తిత్వ వికాసం 368
- బి. ఈరనారప్ప
82. నన్నయ ఆంధ్రమహాభారత అవతారిక - సామాజిక సాంస్కృతిక దృక్పథం 372
డా॥ కొయ్యా శ్రీనివాసులు,
83. భాగవతంలో అంబరీషుడి వైశిష్ట్యం 376
- డా॥ ఎం.లక్ష్మయ్య
84. ఆంధ్ర మహాభారతంలోఉదాత్తపాత్రలు- వ్యక్తిత్వవికాసం 380
- అంకే మదన్‌మోహన్

# 83. భాగవతంలో అంబరీషుడి వైశిష్ట్యం

డా॥ ఎం.లక్ష్మయ్య, తెలుగు ఉపన్యాసకులు,
సి.ఎస్.ఎస్.ఆర్ & ఎస్.ఆర్.ఆర్.ఎం. డిగ్రీ & పి.జి కళాశాల, కమలాపురం,
కడప జిల్లా, సెల్: 9492495437

పరిచయం:- నిగర్వచూడామణి, సహజ పాండిత్య బిరుదాంకితుడైన పోతన శ్రీనాధుని సమకాలికుడు. పోతన లక్కమాంబ, కేసన దంపతులకు జన్మించాడు. అతని గురువు ఇవటూరి సోమనారాధ్యుడు. పోతన ఓరుగల్లు నివాసి అని శేషాద్రి రమణకవులు తెలిపారు. పోతన కడప జిల్లాలోని ఒంటిమిట్ట గ్రామం అని వావికొలను సుబ్బారావు వాదించాడు. ఈవిధంగా పోతన జన్మస్థలం విషయంలో భిన్నభిప్రాయాలున్నాయి. పండిత పామరులను మెప్పించే విధంగా కవిత్వం రాసిన కవి పోతన అని చెప్పవచ్చు. భాగవతాన్ని "సాత్వత సంహిత " అని కూడా అంటారు. వ్యాస మహర్షి రాసిన భాగవతాన్ని ఆంధ్రీకరించి తన జీవితాన్ని, తెలుగువారిని ధన్యులను చేశాడని భావించవచ్చు. భాగవతంలోని పద్యాలు వినని వారుండరు. పోతన కవిత్వంలో భక్తి, మాధుర్యం, తెలుగుదనం కలగలసి ఉంటాయి. నన్నయ అక్షర రమ్యతకు వారసుడు పోతన. భక్తి భావంతో, కవితా ప్రతిభతో ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించిన కవిశ్రేష్ఠుడు పోతన. రాజులకు లోబడకుండా వ్యవసాయయంతో జీవించిన హాలికుడు అతడు. తెలుగు గడ్డపై రామాయణ,భారతాల కంటే భాగవతమే ఎక్కువ ప్రాచుర్యం పొందిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తెలుగులో తొలిసారిగా తన కృతిని నరాంకితం చేయనని ప్రతిజ్ఞ చేసిన కవి పోతన. తన భాగవతాన్ని శ్రీరామ చంద్రునికి అంకితం చేశాడు. భాగవతంలో తొమ్మిదవ స్కందంలోని అంబరీషుడి యొక్క వైశిష్ట్యాన్ని గురించి తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

సప్తద్వీప విశాల భూభరము దో:స్తంభంబు నం బూని సం
ప్రాప్త శ్రీ యుతుడై మహీవిభవ సంపచ్ఛాతురిం గల్గి దు
ర్వ్యాప్తిం జెందక వైష్ణవార్చనల మేరం గాలముంబుచ్చుచున్
సుప్తిం బొందక యొప్పె సద్గుణ గరిష్ఠుం డంబరీఘం డిలన్

నాభాగుని కుమారుడు అంబరీషుడు. ఇక్ష్వాకుడు అంబరీషునికి పెదనాన్నవుతాడు. అంబరీషుడు ఏడు దీవులతో కూడిన భూ మండాలాన్ని ఎంతో వైభవంగా పరిపాలించాడు. సద్గుణ సంపన్నుడై , విష్ణుభక్తి పరాయణుడై, పరాక్రమవంతుడై దక్షతతో ప్రజారంజకంగా రాజ్యపాలన చేశాడని చెప్పవచ్చు. గొప్ప రాజోత్తమునిగా కీర్తిప్రతిష్టలను పొందాడు.

నిరంతరం శ్రీహరిని అర్చించాలనుకోవడమే అంబరీషుడి కోరిక. సదా భగవంతుని కార్యకలాపాలలో ఎప్పుడు నిమగ్నుమై ఉండేవాడు. లౌకికపరమైన రాజ్యపాలనను కూడా అప్రమత్తతతో, చాకచక్యంగా కొనసాగించేవాడు. రాజర్షిగా వినుతికెక్కాడు. బంగారంను, మట్టిపెళ్లలను సమానంగా చూసేవాడు. సర్వకర్మలను హరి సమర్పణ బుద్ధితో ఆచరిస్తూ కర్మయోగి అనే పేరుపొందాడు.

అంబరీషుడు నిరంతరం శ్రీహరిపై విష్ణుభక్తులపై మనస్సు లగ్నం చేసేవాడు. అతడు పలికినా, తాకినా, ఆఘ్రానించినా,రుచిచూసినా హరి హరి అని తలచేవాడు. ఆవిధంగా అసామాన్యమైన విష్ణుభక్తుడై రాజ్యమేలేవాడు. కాలం గడిచేకొద్ది ఆ మహనీయునికి భార్యా, పిల్లలపై వస్తు, వాహనాలపై విరక్తి కలిగింది. రాజు సంసారం పట్ల మోహాన్ని వదులుకుని పరిశుద్దుడై ఏకాంతంగా భక్తి పారవశ్యంలో మునిగిపోయేవాడు. అతని భక్తికి మెచ్చి పురుషోత్తముడు సుదర్శనచక్రాన్ని భక్తుని రక్షణకోసం పంపుతాడు. అంబరీషుడు తనకు తోడు నీడలాగా ఉన్న పట్టపురాణితో కలసి ద్వాదశి వ్రతాన్ని ఒక సంవత్సరం పాటు చేస్తాడు. వ్రతం పుర్తయ్యాక కార్తీక మాసంలో మూడు రాత్రులు ఉపవాసం ఉంటాడు. చివరిరోజు యమునానదిలో స్నానం చేసి శ్రీహరిని సువాసలు వెదజల్లే, రంగు రంగుల పువ్వులతో పూజిస్తాడు. ఆ సమయంలో వందల ఆవులను వైదిక శ్రేష్టులకు దానం చేశాడు. అనేక మంది బ్రాహ్మణోత్తములకు సంతృప్తిగా షడ్రసోపేతమైన భోజనం వడ్డించిన తర్వాత తాను భోజనం చేయడానికి పూనుకున్నాడు. ఆ సమయంలో వేదాలను పుక్కిట పట్టిన వాడు, మహాతపస్సంపన్నుడూ, గొప్ప యోగాభ్యాస నిపుణుడు, సూర్యునిలా ప్రకాశించేవాడైన దుర్వాసుడు అతని ఇంటికి అతిథిగా వస్తాడు.

మునీశ్వరున్ని చూసి అంబరీషుడు ఆయన పాదాలు కడిగి పూజించి కూర్చోవడానికి ఆసనాన్ని ఏర్పాటు చేశాడు. తన ఇంట్లో భోజనం చేయమని ప్రార్థిస్తాడు. ఆ మహాత్ముడు సంతోషించి రాజు కోరికను అంగీకరిస్తాడు. తర్వాత ముని యమునా నదిలో స్నానం చేసి ధ్యానం చేస్తూ నీటిలో మునిగి ఆలస్యంగా వస్తాడు. అప్పటికి ద్వాదశి తిథి గడియ మాత్రమే ఉంది. ద్వాదశిలోనే పారణ చేయవలసి ఉంటుందని అంబరీషుడు చింతించాడు. పారణ చేస్తే దుర్వాస మునిని అలక్ష్యం చేసినట్లవుతుంది. పారణ చేయకపోనే వ్రత ఫలం దక్కదు. ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్లుగా ఉంది రాజు పరిస్థితి. అప్పుడు వేద పండితులను పిలిపించి తన పరిస్థితిని తెలియజేస్తాడు. నీళ్ళు తాగితే భోజనం చేసినట్లు అవుతుంది, చేయనట్లు అవుతుందని పండితులు చెబుతారు. తర్వాత అంబరీషుడు మనసులో శ్రీహరిని స్మరించి నీళ్ళు తాగి యమునకు స్నానానికి వెళ్ళిన దుర్వాసముని కోసం ఎదురుచూస్తున్నాడు.

కొంత సమయానికి దుర్వాసముని వస్తాడు. రాజు చేసిన పనిని తన మనోదృష్టితో తెలుసుకుంటాడు. కనుబొమ్మలు ముడిపడేటట్లుగా, శరీరం కంపించిపోయేటట్లు కోపం తెచ్చుకున్నాడు. సభలో ఉన్న వారందరి ముందు ఐశ్వర్యమదంతో వీని దుశ్చర్యను మీరు చూశారు కదా! నన్ను భోజనానికి పిలిచి ముందు తానే తిని కూర్చున్నాడు. వీడు విష్ణుభక్తుడుకాడు, ధర్మానికి భంగం కలిగించి చెడ్డవాడయ్యాడు. నా శక్తేమిటో ఇప్పుడు చూపుతానని కోపంతో తన సిగలోని ఒక జడను సమూలంగా పెరికి దానిచే ఆయుదహస్తమైన కృత్యను సృష్టించి అంబరీషుని మీదకు ప్రయోగించాడు.

అప్పుడాకృత్య శూలాన్ని ధరించి నేల కుంగిపోయేటట్లుగా కాళ్ళతో తొక్కుతూ అంబరీషునిపైకి దూకింది. సర్వాంతర్యామి అయిన శ్రీహరి ఆ సంగతిని గమనిస్తున్నాడు. వెర్రి తాపసి చేసేమాయను

చక్కబెట్టమని సుదర్శన చక్రాన్ని పంపించాడు. అప్పుడది ప్రళయాగ్నిలాగా వచ్చింది. అలా వచ్చిన సుదర్శన చక్రం ముని పంపిన కృత్య అనే శక్తిని కాల్చివేసింది. దానితో తృప్తి పడకుండా ముని వెంటపడింది. అతడు మేరుపర్వతపు గుహలోకి వెళ్ళాడు వెంటనే అదికూడా ముని వెంట వెళ్ళింది. అతడెక్కడికి వెళితే అక్కడికి వెళ్ళేది. ఏ లోకానికి వెళ్ళినా తరుముకొచ్చే ఆ చక్రపు మంటలను మాన్పేవారు లేకపోవడం వల్ల ఆ దుర్వాసుడు బ్రహ్మలోకానికి వెళ్తాడు. బ్రహ్మను చూసి ఓ విధాతా! సృష్టించే పనిలో నేర్పు, తీర్పు గల విలాసమైన చూపులుగల వాడా! తనను కాపాడమని ప్రార్థిస్తాడు. అప్పుడు బ్రహ్మ సమస్త లోకాలను రక్షించువాడు శ్రీహరి. పురుషోత్తముడు ప్రయోగించిన సుదర్శన చక్రాన్ని అడ్డుకోలేనని చెబుతాడు. ఆ మహర్షి అక్కడనుండి కైలాసానికి వెళ్ళి శివునితో తన బాధను విన్నవించుకుంటాడు. పరమశివుడు నాయనా శ్రీహరి విశ్వేశ్వరుడు, బ్రహ్మండనాయకుడు. జనన మరణాల చక్రభ్రమణాలకు కారకుడు ఆయనే. శ్రీహరి మాయను తెలుసుకోవడం సులభసాధ్యంకాదు. ఆ దేవదేవుని వల్ల నేను, బ్రహ్మ, నారదాది మునీంద్రులు, దేవతలు భ్రాంతికి లోనవుతున్నాము. అలాంటి సర్వేశ్వరుని విష్ణుచక్రాన్ని వెనుకకు పంపడం నా చేతకాదని ఆ మునితో చెబుతాడు." బ్రహ్మ విష్ణు శివైకాత్మమ్" త్రిమూర్తులు ఒకే శక్తి నుండి వెలువడిన మూడు రూపాలు. అహంకారంతో దుర్వాసుడు అది గుర్తించలేకపోయాడు. విధాత, శంకరులు అది తెలియజేయడానికే మిన్నకున్నారు. శ్రీహరినే శరణువేడి అనుగ్రహము పొందమని పరమేశ్వరుడు చెబుతాడు.

వైకుంఠంలో రత్నాలు పొదిగిన బంగారు వేడ పైభాగంలో లక్ష్మీదేవితో సుఖాసీనుడై ఉన్న పురుషోత్తమున్ని దుర్వాస మహర్షి చూసి భక్త వరదా! నారాయణా! పాహిమాం పాహిమాం నీ చక్ర జ్వాలలనుండి తనను కాపాడమని వేడుకుంటాడు. నీ మహిమ అనంతమైనది లేశమంత కూడా తెలుసుకోలేకపోతిని. నా అజ్ఞానాన్ని మన్నించు. ఎంతటి పాపాత్ముడైనా నీ పేరును పలికితే చాలు వానికి అనంత సుఖాలను కల్గిస్తున్నావు. నేను అహంకారంతో నీ ప్రేమకు పాత్రుడైన అంబరీషునకు కీడు చేశాను. నాపై దయచూపమని శ్రీహరి పాదాలపైపడి వేడుకున్నాడు.

అప్పుడు శ్రీమహావిష్ణువు ఓ మహర్షీ వినయ సంపన్నులు, బుద్ధిమంతులైన సాధువులు, నిష్కల్మషమైన భక్తులు నాకు అత్యంత ప్రీతిపాత్రులు. భక్తి బందాలకు చిక్కిన నేను నా భక్తుని కెన్నంటి రక్షించుకుంటాను. గోవు వెంటబడే లేగదూడలాగా నేను భక్తుని వెంబడిస్తూ ఉంటాను. భౌతిక సుఖాలను వదిలి నన్నే సమ్ముకున్న వారిని రక్షిస్తాను. సద్బ్రాహ్మణులకు తపస్సు, విద్య అనేవి రెండూ ముక్తిని కల్గిస్తాయి. దుర్మార్గులైన వారికి అవి కీడును కలుగజేస్తాయి. నా భక్తులను కష్టపెట్టేవారికి నా తేజము ఆముధంలాగా భయాన్ని కల్గిస్తుంది దు:ఖాన్ని మిగిలిస్తుంది. మహర్షి నీవు ఇక్కడ నుండి వెళ్ళు సద్గుణ సంపన్నుడైన అంబరీషుని దగ్గరకు వెళ్ళి శరణువేడు. ఆ మహా భక్తున్ని ప్రసన్నుని చేసుకొమ్మని శ్రీమన్నారాయణుడు అజ్ఞాపిస్తాడు. దుర్వాసుడు అంబరీషుని దగ్గరకు వచ్చి పాదాలు పట్టుకుంటాడు. మహర్షి పాదాలు పట్టుకున్నప్పుడు రాజు తడబడ్డాడు. అపారమైన కరుణతో విష్ణుచక్రాన్ని స్తుతించాడు. ఓ చక్రాయుధమా! శ్రీహరి మన్ననలు పొందిన తేజశ్శాలివి. పంచభూతాలు, సకలప్రాణుల సత్యము నీవే. నిత్యమైన తేజస్సు నీవే. నీకు నమస్కరిస్తున్నాను. ఆ మునిని కాపాడు నాకది చాలని అంబరీషుడు అన్నాడు. అనేక విధాలుగా ప్రార్థించాడు. నేను ధర్మమార్గాను వర్తినై అర్థుల కోర్కెలనిచ్చు దాతనైతే, సద్బ్రాహ్మణులను దైవ స్వరూపంగా

బావించునట్టైతే ఈ దుర్వాసునికి సుభము గల్గుగాక!.

సర్వగుణాత్ముడైన శ్రీహరి నా సేవలచేత తృప్తి పొందింటే ఈ దుర్వాస ముని సుదర్శన చక్రము నుండి రక్షించబడుతాడని ప్రతిజ్ఞాపూర్వకంగా తెలియజేస్తాడు. రాజర్షి ప్రార్థనను మన్నించి సుదర్శన చక్రం తిరిగి వైకుంఠానికి వెలుతుంది. అప్పుడు ముని శాంతిని పొందుతాడు. భూవరా నేను చేసిన దోషాన్ని మన్నించావు. దయాగుణంలో నీకు నీవే సాటి. నీకు ఎల్లవేళలా శుభం కల్గుగాక అని చెప్పి అక్కడ నుండి ఆకాశమార్గాన బ్రహ్మలోకానికి వెళ్తాడు.

దుర్వాసుడు తిన్న తర్వాత మిగిల్చిన పవిత్రమైన భోజనపదార్థాలను అంబరీషుడు తింటాడు. జరిగినదంతా శ్రీహరి ప్రభావమని భావిస్తాడు. అరిషడ్వర్గాలను జయించిన అంబరీషుడు తర్వాత యోగ్యులైన కుమారులకు రాజ్యభారాన్ని అప్పగించి శ్రీహరి కటాక్షమును పొంది తపస్సు చేసుకోవడానికి అడవులకు వెలుతాడు.

క్షత్రియ వంశానికి చెందిన వాడైన అంబరీషుడు పరమ శాంతమూర్తి, వినయ సంపన్నుడు. మహాజ్ఞానిగా నాటి రాజలోకంలో కీర్తింపబడ్డాడు. శ్రీహరి భక్తాగ్రేసరులలో ప్రథముడిగా వినుతింపబడ్డాడు. కాని సర్వసంగ పరిత్యాగి, ముని వృత్తినున్న వాడు సాధువు. సత్వగుణ సంపన్నుడై ఉండవలసిన దుర్వాసుడు అరిషడ్వర్గాలకు లోనయ్యి, శాంతాన్ని కోలోతాడు. భాగవతోత్తమునికి హాని తలపెట్టాడు. భక్తుడు భగవంతుడు ఒక్కడే అనే విషయాన్ని ఆ ముని గ్రహించలేకపోయాడు. భక్తునకు ద్రోహం చేసినా అది భగవంతునికి చేసినట్లేకదా, చేజేతులా దుర్వాసుడు ఆపదను కొనితెచ్చుకున్నాడు.

ఈ వ్యాసంలో దుర్వాసుని ద్వారా అహంకారం, క్రోదం అనేవి దుష్ఫలితాలిస్తాయనే విషయాన్ని గ్రహించవచ్చు. భారతీయ సంస్కృతిలో సామాన్యుల నుండి సార్వభౌముల వరకు ఎందరో భక్తిమార్గాన పయనించి కైవల్యాన్ని పొందినారని చెప్పవచ్చు. అలాంటివారిలో సుదాముడు, గుహుడు, శబరి, జనకాది రాజర్షుల వరకు భక్తి మార్గం ద్వారా కైవల్యాన్ని పొందినవారే. ఎంత తపస్సంపన్నులైనప్పటికి 'నేను-నాది' అనే అహంకారంతో వర్రవీగితే దుర్వాసుని వలె కడగండ్లపాలు కావలసిందేనన్న విషయం ఈ కథ ద్వారా వెల్లడౌతోంది.

ఆధార గ్రంథాలు:

1. శ్రీమదాంధ్ర భాగవతం - పోతన.
2. సంపూర్ణపోతన భాగవతం - తిరుమల తిరుపతి దేవస్థానం.
3. భాగవత కథా సమీరాలు - సి.సాలమ్మ
4. భాగవత కథలు - సి.రామచంద్ర
5. భాగవత సారం - పండిత టి.లక్ష్మణాచార్యులు
6. భాగవత ప్రసాదం - టి.రామ సుబ్బారెడ్డి.